మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :236 ఎడిటర్: గౌడిశాల సోమయ్య శనివారం 25-01-2025 పేజీలు :4 వెల : 2రూ

# దావోస్ టూర్ సక్సెస్..
# స్వరాష్ట్రానికి సీఎం రేవంత్



హైదరాబాద్, జనవరి 24: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌కు చేరుకున్నారు. నాలుగు రోజుల దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని సీఎం రేవంత్‌తో తెలంగాణ రైసింగ్ బృందం హైదరాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా సీఎంకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, కీలక నేతలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేలు మల్రెడ్డి రాంరెడ్డి, దానం నాగేందర్, ఈర్లపల్లి శంకర్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు కలిసి ముఖ్యమంత్రికి గ్రాండ్‌గా వెల్కమ్ చెప్పారు. భారీ పెట్టుబడులను ఆకర్షించి, కీలకమైన ఒప్పందాలు చేసుకుని, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలను తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆకర్షించి రాష్ట్రానికి వచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందానికి కాంగ్రెస్ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌కు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారు. వివిధ దిగ్గజ కంపెనీలతో భేటీ అయి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పందాలు కుదర్చుకుంది తెలంగాణ ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో అనేక ప్రముఖ కంపెనీల అధినేతలు రాష్ట్రంలో పెట్టుబుడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు. దాదాపు 20 కంపెనీలు రాష్ట్రంలో ఆయా సంస్థలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకున్నాయి. దిగ్గజ కంపెనీలతో 1.78 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ కుదుర్చుకుంది తెలంగాణ సర్కార్. ఈ కంపెనీల రాకతో వేలల్లో ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది.

## కేసీఆర్, కేటీఆర్‌లకు కొరియర్‌లో
# ENO ప్యాకెట్లు




హైదరాబాద్, జనవరి 24: తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అగ్ర నేతల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. అలాంటి వేళ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ స్పందించారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమాశంలో ఆయన మాట్లాడుతూ.. గేమ్ చేంజర్‌లాగా రైజింగ్ తెలంగాణ కోసం రాష్ట్రానికి సీఎం రేవంత్ రెడ్డి బృందం పెట్టుబడులు తీసుకు వచ్చారని తెలిపారు.

తాము అభివృద్ధి చేస్తుంటే బీఆర్ఎస్ వాళ్లు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ కార్య నిర్వాహాక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఈనో (%జుచీూ%) ప్యాకెట్లు కొరియర్ చేసినట్లు చెప్పారు. బీఆర్ఎస్ నేతల కడుపు మంట తగ్గడం కోసం.. వారికి %జుచీూ% ప్యాకెట్లు పంపిస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ వాళ్ళకి జీర్ణించుకునే తత్వం

2లో

## ఆ ప్రాజెక్టుకు మేము
# వ్యతిరేకం.



హైదరాబాద్: మాజీ మంత్రి హరీష్‌రావు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, హరీష్ రావు అసమర్థత కారణంగా తెలంగాణ తీవ్రంగా నష్ట పోయిందని చెప్పారు. కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ హయాంలో నష్టం జరిగిందని అన్నారు. కాళేశ్వరం కూలితే కనీసం తెలంగాణ ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పలేదన్నారు. శుక్రవారం నాడు తెలంగాణ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ... ఐఏఎస్ అధికారుల గురించి చిల్లరగా మాట్లాడవద్దని చెప్పారు. హరీష్‌రావు చిల్లర రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. వాళ్ల హయాంలో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా కేటాయింపులు చేయలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనపై
## కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి లాభం వస్తుందంటే విమర్శలు అవసరం లేదని చెప్పారు. తెలంగాణ వారినే దావోస్ తీసుకెళ్లి అక్కడ అగ్రిమెంట్లు చేసుకోవడమేంటి? అని ప్రశ్నించారు.

శుక్రవారం నాడు బీజేపీ కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశాల నుంచి తెలంగాణకు పెట్టుబడులు రావాలని చెప్పారు. ఒప్పందాలు పేపర్‌కే పరిమితం కావొద్దని తెలిపారు పారిశ్రామికవేత్తలను తెలంగాణ ప్రభుత్వం వేధిస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు.

# కిడ్నీ రాకెట్ కేసు సీఐడీకి:
## మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం



హైదరాబాద్, జనవరి 24: కిడ్నీ రాకెట్ తరహా చట్టవ్యతిరేక కార్యకలాపాలను సహించేది లేదని తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని చాలా సీరియస్‌గా పరిగణిస్తున్నామన్నారు. కేసుతో సంబంధం ఉన్న వాళ్లందరిని కఠినంగా శిక్షించాలని ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. అందుకు అవసరమైన అన్ని ఆధారాలను సేకరించాలని సూచించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ కోసం కేసును సీఐడీకి అప్పగించాలని ఆయన ఆదేశించారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తుకు మంత్రి రాజనర్సింహ

2లో

# అక్రమ నిర్మాణాలపై హైడ్రా మరో కీలక నిర్ణయం

హైదరాబాద్: అమీన్‌పూర్ మున్సిపాలిటీలో సమగ్ర సర్వేకు హైడ్రా సిద్ధమైంది. రహదారులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల కబ్జాలపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఆక్రమణలపై నిగ్గు తేల్చే పనిలో హైడ్రా అధికారులు ఉన్నారు. తమ కాలనీలోని పార్కులు, రహదారులతో పాటు కొన్ని ప్లాట్లను పక్కనే ఉన్న గోల్డెన్ కీ వెంచర్స్ వారు ఆక్రమించారంటూ హైడ్రాకు వెంకటరమణ కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 152, 153లో ఉన్న వెంకటరమణ కాలనీలో హైడ్రా అధికారులు సర్వే చేశారు. పార్కులు, రహదారులు కబ్జాకు గురైనట్లుగా నిర్ధారణకు హైడ్రా అధికారులు



వచ్చారు.వెంకటరమణ కాలనీలోకి చొరబడి గోల్డెన్ కీ వెంచర్స్ ఆక్రమణలకు పాల్పడినట్లు ప్రాథమిక నిర్ధారణ

2లో

## దావోస్ దారి ఖర్చులు
## వృధా చేసిన సీఎం రేవంత్



హైదరాబాద్, జనవరి 24: మెగా కృష్ణారెడ్డి కంపెనీతో ఒప్పందానికి దావోస్ వెళ్ళాలా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు. జూబ్లీహిల్స్‌లో రోడ్డుకు అటు వైపు సీఎం రేవంత్ రెడ్డి ఉంటారని.. ఇటు వైపు మెగా కృష్ణారెడ్డి ఉంటారని వివరించారు. దావోస్ టూర్‌కు సీఎం రేవంత్ రెడ్డి దారి ఖర్చులు వృధా చేశారని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే హరీష్ రావు విలేకర్లతో మాట్లాడుతూ.. గోదావరి జలాల విషయంలో

2లో

## కేంద్రమంత్రి బండి సంజయ్
## ఆసక్తికర వ్యాఖ్యలు

కరీంనగర్, జనవరి 24: కేంద్రమంత్రి బండిసంజయ్‌ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో తనకు ఎలాంటి విభేధాలు లేవని

2లో

## ఆ నివేదిక తర్వాతే మహిపాల్‌పై నిర్ణయం



హైదరాబాద్, జనవరి 24: "కేసీఆర్ ఫోటోను పెట్టుకుంటా.. నాకు ఇష్టమైతేనే రేవంత్ రెడ్డి ఫోటో పెడతా " అంటూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు.

2లో

# కేసీఆర్, కేటీఆర్‌లకు కొరియర్‌లో ENO ప్యాకెట్లు

పెరగడం కోసం ఒక క్యాంపెయిన్ స్టార్ట్ చేస్తున్నామని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ స్పష్టం చేశారు.

అలాగే కేసీఆర్, కేటీఆర్ కడుపు మంట తగ్గడం కోసం %జుచీూ% ప్యాకెట్లను కొరియర్ చేస్తున్నానన్నారు. బీఆర్ఎస్ నేతలకు ఈనో ప్యాకెట్లు పంపాలంటూ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ పిలుపు నిచ్చారు. రాష్ట్రంలోని అభివృద్ధి తట్టుకోలేక పోతున్న వారు.. ఈ %జుచీూ%తో జీర్ణించుకొంటారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే గుడ్డలు ఊడదీసి కొడతామంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ హెచ్చరించారు.

# దావోస్ దారి ఖర్చులు వృధా చేసిన సీఎం రేవంత్

తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే.. రేవంత్ సర్కార్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ నిప్పులు చెరిగారు.

ఏపీని ఆపడం చేతకాకుంటే.. అఖిల పక్షాన్ని తీసుకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సూచించారు. ఈ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. గురదక్షిణ చెల్లించుకొంటున్నట్లు అనుమానం కలుగుతోందని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. బనకచర్ల ద్వారా 200 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకు పోతుంటే.. రేవంత్ రెడ్డి మౌనంగా ఉండడం వెనుక కారణం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు.

# ఆ నివేదిక తర్వాతే మహిపాల్‌పై నిర్ణయం

శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... గూడెం మహిపాల్ రెడ్డి మాటలను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కొంత సమస్య ఉందని.. కమిటీ వేశామని.. కమిటీ అన్ని విషయాలపై అధ్యయనం చేస్తుందని పీసీసీ చీఫ్ చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న అంశంపై కూడా కమిటీ అధ్యయనం చేస్తుందని చెప్పారు. పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గతంలో ఎమ్మెల్యేల ద్వారానే లబ్దిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. ఏ పార్టీ వాళ్ళు అని తాము చూడడం లేదని.. పెద్దవాళ్ళకి పథకాలు ఇస్తున్నామని వెల్లడించారు. పెట్టుబడి పెట్టడానికి అనేక కంపెనీలు వస్తాయని.. అందులో మేఘా కృష్ణారెడ్డి కంపెనీ ఒకటన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పాత కొత్త ఇబ్బందులు ఉన్నాయన్నారు. అలాగే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడిన అంశాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. కమిటీ పరిశీలన తర్వాత సరైన నిర్ణయం తీసుకుంటామని పీసీసీ చీఫ్ వెల్లడించారు.

## 4.5 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పట్నం మహేందర్ రెడ్డి



**ఘట్కేసర్ జనవరి 24 (నమస్తే హైదరాబాద్)**

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీలో 4.5 కోట్ల నిధులతో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ కమిషనర్ చంద్రశేఖర్, బి బ్లాక్ అద్యక్షుడు వేముల మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు మామిళ్ల ముత్యాల యాదవ్ పాల్గొన్నారు.

పావని జంగయ్య మాట్లాడుతూ ఘట్కేసర్ లో మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందుకు వెళ్లడానికి సహకరించిన నాయకులకు నా యొక్క కృతజ్ఞతలు తెలుపుతూ, ఈరోజు నాలుగు కోట్ల యాభై ఐదు లక్షల నిధులతో మున్సిపాలిటీల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అందులో సీసీ రోడ్డు బిటి రోడ్లు ఉన్నాయని, మున్సిపాలిటీ లో పార్కుల అభివృద్ధి, మద్దిరెడ్డి సదుపాయం వీధిదీపాలు ఏర్పాటు పార్కుల సంరక్షణ పేద మధ్యతరగతి ప్రజలకు వైద్య సదుపాయం కోసం ఏర్పాట్లు ఇలా అనేక అభివృద్ధి పథంలో ఘట్కేసర్ ముందుకు సాగిందని, ఇలాగే ప్రతి ఒక్కరు రానున్న రోజుల్లో మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# కిడ్నీ రాకెట్ కేసు సీఐడీకి: మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

సూచించారు. సరూర్ నగర్‌లో కిడ్నీ రాకెట్ కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలన రేపింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై శుక్రవారం తన నివాసంలో ఉన్నతాధికారులతో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ వ్యవహారంపై వైద్యుల కమిటీ ఇచ్చిన ప్రాధమిక నివేదినకు ఆయన పరిశీలించారు. అనంతరం ఈ కేసు పూర్వపరాలను సైతం మంత్రి సమీక్షించారు. ఈ కిడ్నీ రాకెట్ వ్యవహారంపై తమిళనాడు, కేరళ, కర్ణాటక ప్రభుత్వాలకు సమాచారం ఇవ్వాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు.

# అక్రమ నిర్మాణాలపై హైడ్రా మరో కీలక నిర్ణయం

చేశారు. ఈ విషయంలో మరింత లోతైన సర్వే చేయించేందుకు హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సర్వే ఆఫ్ ఇండియా , ఏడీ సర్వే సంయుక్త ఆధ్వర్యంలో జాయింట్ సర్వే చేసేందుకు హైడ్రా అధికారులు ప్రయత్నం చేశారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని వెంకటరమణ కాలనీకి ఆనుకుని పలు కాలనీల నుంచి కూడా హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఇలా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో సమగ్ర సర్వే చేసేందుకు హైడ్రా అధికారులు సిద్ధమయ్యారు. అందరి సమక్షంలో పారదర్శకంగా జరిగే ఈ సర్వేలో భాగస్వామ్యం కావాలని హైడ్రా అధికారులు కోరారు. హైడ్రా సర్వే అంటూ చుట్టుపక్కల ఉన్న కాలనీ వాసులను గోల్డెన్ కీ వెంచర్స్ నిర్వాహకులతో పాటు.. పలువురు ఆక్రమణదారులు తప్పుదోవ పట్టిస్తున్నారు.

వారి ఆక్రమణలు కప్పి పుచ్చుకోడానికి చేస్తున్న ప్రయత్నాలకు ఎవరూ బలి కావద్దని హైడ్రా అధికారులు సూచించారు. ఇప్పటికే పలు ఆరోపణల నేపథ్యంలో గోల్డెన్ కీ వెంచర్స్ ఆస్తులను ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్(ఈడీ) అటాచ్ చేసిన విషయం విధితమే. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని ఆర్టీసీ కాలనీ, రంగారావు వెంచర్, చక్రపురి కాలనీ వాసులు కూడా ఏమైనా కబ్జాలుంటే ఫిర్యాదు చేయాలని.. ఈ సమగ్ర సర్వేలో వారిని కూడా భాగస్వామ్యం చేస్తామని హైడ్రా అధికారులు చెప్పారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని కాలనీ వాసులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని.. ఏమైనా ఫిర్యాదులుంటే హైడ్రా కార్యాలయానికి వచ్చి నేరుగా ఫిర్యాదు చేయాలని హైడ్రా అధికారులు సూచించారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు

అన్నారు. గంగుల కమలాకర్‌తోనే కొద్దిగా గ్యాప్ ఉందని త్వరలో అదికూడా సెట్ అయిపోతుందన్నారు. శుక్రవారం నాడు కరీంనగర్‌లో కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన సభలో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. కరీంనగర్‌ను అభివృద్ధి చేయడమే తనకు తెలుసన్నారు. జిల్లా అభివృద్ధి కోసం రాజకీయాలలకు అతీతంగా కలిసి పనిచేయాలని కోరుతున్నామన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నానన్నారు. కరీంనగర్‌లో నాలుగు వేల ఇండ్లకు నిరంతరాయంగా 24 గంటల పాటు నీళ్లు సరఫరాల అవుతాయన్నారు. పేదరికం నుంచి హర్యానా సీఎంగా, కేంద్రమంత్రిగా ఎదిగిన మనోహర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం ఎంతో గర్వకారణమన్నారు. కరీంనగర్‌లో డంప్ యార్డ్‌తో ప్రజలు అల్లాడిపోతున్నారని.. డంపింగ్ యార్డు సమస్య నుంచి కరీంనగర్ ప్రజలకు విముక్తి కల్పిస్తామన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే కొట్లాడి సాధించినట్లు తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాదం స్కీంలో చేరుస్తున్నామని తెలిపారు. అలాగే కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్‌లో చేరుస్తామన్నారు. సిరిసిల్ల, వంగర ప్రాంతాల్లో నవోదయ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రిని కూడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్లలో తెలంగాణకు 12 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, రోడ్ల కోసమే లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామని బండి సంజయ్ వెల్లడించారు.

# నమస్తే హైదరాబాద్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సిఐ గోవిందరెడ్డి నమస్తే హైదరాబాద్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించే విధంగా ఉండాలన్నారు. ప్రజా సమస్యలను చూపించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందని తెలిపారు. నమస్తే హైదరాబాద్ దినపత్రిక నిజాలను నిర్భయంగా రాయడంలో ముందుంటుందని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో నమస్తే హైదరాబాద్ దినపత్రిక ఎడిటర్ గొడిశాల సోమయ్య గౌడ్ , క్విక్ టుడే ఎడిటర్ బుచ్చిరెడ్డి, ,భవత్ మీడియా సి ఈ ఓ రమేష్, వాయిస్ టుడే రిపోర్టర్ రఘు,రవి ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో మీడియా పాత్ర కీలకం..!

## వాయిస్ టుడే దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి, ఎస్సై కృష్ణయ్య





**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):**

సమాజంలో మంచి జరగాలన్న,శాంతి భద్రతలు పరిరక్షించడంలో మీడియా పాత్ర కీలకంగా ఉంటుందని మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి అన్నారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో శుక్రవారం వాయిస్ టుడే న్యూస్ దినపత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోవింద్ రెడ్డి మాట్లాడుతూ, మంచి కథనాలకు ఒక దిక్సూచిలా,మీడియా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది అని సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, విద్రోహ శక్తులను వెలికి తీసి ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో మీడియా చేసే కృషి వెల కట్టలేనిది అన్నారు. రోజురోజుకు ప్రజాదరణ పొందుతూ వార్తల సేకరణలో ముందుంటున్న వాయిస్ టుడే దినపత్రిక ప్రతినిధి సోల్లెటి రఘు ను ఆయన అభినందించారు. ఎస్సై కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించే విధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మీడియా ప్రతినిధులు సోమన్న, బుచ్చిరెడ్డి,రమేష్, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు వచ్చినట్టా... రానట్టా...!



**మేడిపల్లి, (నమస్తే హైదరాబాద్)** :కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం 6 గ్యారంటీల పథకంతో ప్రజల ముందుకు వచ్చి ప్రజల ఓట్లతో గెలిచి గద్దెనెక్కిన పెద్దలు పథకాల పేరుతో ఆశల పల్లకిలో ఊరేగిస్తూ ఏడాది తర్వాత ప్రజా పాలన గ్రామ సభ, వార్డు సభ అంటూ మీరు ప్రజలకు తీర్చలేని ఆశలు పెడుతూ అధికారులను పావులుగా వాడుకుంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరాశకు గురి చేస్తున్నరని బిజెపి మేడ్చల్ జిల్లా బిల్డర్స్ సెల్ కన్వీనర్ పాలకుర్తి శేషగిరిరావు ఆరోపించారు. ప్రభుత్వానికి పాలకుల చిత్తశుద్ధి ఉంటే శత్రు స్థాయిలో పరిశీలించి అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు మంజూరు చేయాలని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందేవరకు బిజెపి పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని అన్నారు. బీజేపీ పార్టీ నుండి ప్రజలపక్షాన నిలపడతాము, ప్రభుత్వం తో పోరాడుతాము ప్రజలకు సంక్షేమ పథకాలు అందెవరుకు విశ్రమించకుండా కష్టపడ్తాము.

# ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల్లో ఆర గ్యారెంటీని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే అమలు చేసి మిగతావి తుస్సు మనిపించారని. ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శమని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి మహిళలకు ఎన్నో పథకాలు ప్రకటించారు. పెళ్లిళ్లకు కళ్యాణ్ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలు నగదు తులం బంగారం ఇస్తానని మభ్య పెట్టాడు. మహిళలకు 2500 పెన్షన్ వృద్ధులకు కూడా కొత్త పెన్షన్స్ ఇవ్వడం లేదు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం ప్రమాణస్వీకారం చేయగానే పథకాలు అమలు చేస్తానని చెప్పాడు. కానీ ఇంకా ఏమి నెరవేర్చలేదు. అమాయక ప్రజలను మోసం చేయడం రేవంత్ రెడ్డికి కొత్త కాదని తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని.ప్రతి ఒక్కరు కలిసికట్టుకు పని చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సూచించారు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి,మండల సీనియర్ నాయకులు ఏల సుందర్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

# నారపల్లి లో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కొండల్ రెడ్డి



**పోచారం జనవరి 24 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లి సప్తగిరి కలని లో అంచనా వ్యయం సాధారణ నిధులు దాదాపు 10 లక్షల తో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమీషనర్ వీరా రెడ్డి, కౌన్సిలర్ సుర్వి రవీందర్ గౌడ్, ఏ ఈ మహిపాల్, శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, నాయకులు మోటుపల్లి శ్రీనివాస్, అకిటి బాల్రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి - ప్రాణదాతగా మారండి.



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** ఆపదలో ఉన్న వారి ప్రాణాలు నిలిపే ఒక మహోన్నత కార్యక్రమంలో భాగంగా 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని26.01.2025 ఉ??9.00గం.లకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ టిఎస్ వి ఎన్ త్రిలేశ్వర్ రావు గారు ఒక ప్రకటనలో తెలిపారు. మనిషి ప్రాణాన్ని కాపాడే ఈ బృహత్తర రక్తదాన కార్యక్రమంలో ఆరోగ్యవంతులైన వారందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా కోరారు.

# అంబులెన్స్ లో ఆడబిడ్డ కు జన్మనిచ్చిన రెడ్డి రాజుల లావణ్య



**దేవర్పుల (నమస్తే హైదరాబాద్):** దేవర్పుల మండల కేంద్రంలోని రెడ్డి రాజుల లావణ్య భర్త అశోక్ పురిటి నొప్పులతో బాధపడుతుండగా అంబులెన్స్ సహాయంతో జనగామ హాస్పిటల్ కి తరలిస్తుండగా అంబులెన్స్ లో ఉదయం 9 గంటల పది నిమిషాలకి ప్రసవించారు పాప ఆరోగ్యంగా ఉన్నదని మెడికల్ ఆఫీసర్లు దృవీకరించారు జనగామలోని గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని మెడికల్ ఆఫీసర్లు ధ్రువీకరించారు.

# చింతకుంట్ల వెంకన్నను మర్యాదపూర్వకంగా కలిసిన - కళామండలి ట్రాన్స్ జెండర్ అధ్యక్షురాలు చిప్పలపల్లి నిహారిక మాదిగ



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 24)**
తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన చింతకుంట్ల వెంకన్నను తుంగతుర్తి నియోజకవర్గం వెయ్యి గొంతులు లక్ష డప్పులు ట్రాన్స్ జెండర్ అధ్యక్షురాలు చిప్పలపల్లి నిహారిక మాదిగ శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చింతకుంట్ల వెంకన్నను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన వేయి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి ప్రతి మాదిగ బిడ్డ డప్పు సంకనేసుకొని తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాచర్ల అనిల్, మంగళపల్లి నాగరాజు, కొమ్ము జనార్ధన్, అందే పరశురాములు, మల్లెపాక చంటి తదితరులు పాల్గొన్నారు

# నమస్తే హైదరాబాద్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై కృష్ణయ్య



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై కృష్ణయ్య నమస్తే హైదరాబాద్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించే విధంగా ఉండాలన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో నమస్తే హైదరాబాద్ దినపత్రిక ఎడిటర్ గౌడిశాల సోమయ్య గౌడ్ , క్విక్ టుడే ఎడిటర్ బుచ్చిరెడ్డి, వాయిస్ టుడే రిపోర్టర్ రఘు,రవి ,శ్రీనివాస్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పరికరాలు అందజేత

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 24:**
తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆడుకోవడానికి క్రీడా సామాగ్రి లేకపోవడంతో ఉపాధ్యాయులు దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే లయన్స్ క్లబ్ వారికి తెలియపరచడంతో వారు వెంటనే స్పందించి శుక్రవారం వెంపటి పాఠశాలలో క్రీడా సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు దాయం ఝాన్సీ రాజిరెడ్డి మరియు లయన్స్ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ గుడిపూడి వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు లక్ష్మారెడ్డి, దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య, ఎనగందుల మల్లేష్, వెంపటి మాజీ ఉపసర్పంచ్ భాషబోయిన వెంకన్న, పులిగుజ్జ యాకయ్య, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# నేరుగా ఓటీటీలో విడుదల కానున్న నయనతార సినిమా..




లేడీ సూపర్ స్టార్ నయనతార ప్రధాన పాత్రలో నటిస్తోన్న లేటేస్ట్ మూవీ టెస్ట్. ఇందులో మీరా జాస్మిన్, నటుడు మాధవన్, సిద్దార్థ్ ప్రధాన పాత్రలు పోషించారు. క్రికెట్ గేమ్ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ 2024 జనవరిలో ప్రారంభమైంది. డైరెక్టర్ సుమన్ కుమార్ కథ అందించిన ఈ చిత్రానికి ఎస్. శశికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. శశికాంత్ దక్షిణ భారతదేశంలోని ప్రముఖ నిర్మాతలు, వ్యాపారవేత్తలలో ఒకరు. విక్రమ్ వేద, జగమే తంత్రం, ఫైనల్ రౌండ్, మండేలా వంటి సినిమాలు నిర్మించిన శశికాంత్..టెస్ట్ మూవీతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రం షూటింగ్ ఇప్పుడు చివరి దశకు చేరుకుంది. వైఎన్ఓటీ స్టూడియోస్ పతాకంపై చక్రవర్తి రామచంద్ర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ప్రస్తుతం ఈ సినిమా విడుదలకు సంబంధించిన సమాచారం ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. టెస్ట్ మూవీని నెట్‌ఫ్లిక్స్ %ఙు%లో ఏప్రిల్ లేదా మేలో స్ట్రీమింగ్ చేయనున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఈ చిత్రంలో నటుడు సిద్ధార్థ్ క్రికెటర్‌గా నటిస్తుండగా, నటుడు మాధవన్ క్రికెట్ టీమ్ కోచ్‌గా నటిస్తున్నారు. ఇందులో నయనతార కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ఈ చిత్రానికి సంగీతదర్శకుడు శక్తి శ్రీ గోపాలన్ సంగీతం అందించారు. దర్శక-నిర్మాత శశికాంత్ నిర్మించిన జగమే తంత్రం థియేటర్లలో కాకుండా నేరుగా %ఙు%లో విడుదల కాగా, ఈ చిత్రం కూడా ఏప్రిల్ లేదా మేలో %ఙు%లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ చిత్రం తరువాత, నటి నయనతార తెలుగులో టాక్సిక్, మలయాళంలో డియర్ స్టూడెంట్, తమిళంలో మన్నంగ్‌కట్టి, రక్కై, మూక్కుట్టి అమ్మన్ 2 వంటి అనేక చిత్రాలకు సంతకం చేసింది. 2025లో టెస్ట్, టాక్సిక్, డియర్ స్టూడెంట్, రక్కై వంటి 4 చిత్రాలు విడుదల కానున్నాయని టాక్.






# ఐపీఎల్ చరిత్రలో అత్యంత చెత్త రికార్డులో ముగ్గురు దిగ్గజాలు.. లిస్టులో ఇద్దరు భారత్ నుంచే

క్రికెట్ ప్రపంచంలో అత్యంత ఉత్కంఠభరితమైన టీ20 లీగ్ ఐపీఎల్ మరో ఎడిషన్ ముందుంది. ఈ మెగా టీ20 లీగ్‌కి ప్రస్తుతం 18వ సీజన్‌కి సిద్ధమైంది. ఫ్రాంచైజీలు ఐపీఎల్ 2025 కోసం తమ సన్నాహాలను ప్రారంభించాయి. ఐపీఎల్‌లో రికార్డులు సృష్టించాలనే ఉద్దేశంతో ఆటగాళ్లు మరోసారి రంగంలోకి దిగనున్నారు. ఈ బ్లాక్‌బస్టర్ టీ20 లీగ్‌లో ఎన్నో అద్భుతమైన రికార్డులు నమోదయ్యాయి. ఇందులో కొన్ని చెత్త రికార్డులు కూడా ఉన్నాయి. వీటిని ఆటగాళ్లు ఎప్పటికీ గుర్తుంచుకోవాలనుకోరు. కాబట్టి, ఏ ఆటగాడు గుర్తుంచుకోవడానికి ఇష్టపడని కొన్ని రికార్డుల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ లీగ్‌లో కొంతమంది బ్యాట్స్‌మెన్‌లు అత్యధిక సంఖ్యలో జీరోకే ఔటైన అవాంఛిత రికార్డును కలిగి ఉన్నారు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సంఖ్యలో డకౌట్ అయిన ముగ్గురు ఆటగాళ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..3. రోహిత్ శర్మ- 17 డక్‌లు..

భారత క్రికెట్ జట్టు స్టార్ బ్యాట్స్‌మెన్, ఐపీఎల్‌లో అత్యంత విజయవంతమైన బ్యాట్స్‌మెన్ జాబితాలో చేరిన రోహిత్ శర్మ కూడా ఈ అవాంఛిత రికార్డుతో సంబంధం కలిగి ఉన్నాడు. ఈ మెగా లీగ్‌లో బౌలర్లను విపరీతంగా నాశనం చేసిన హిట్‌మ్యాన్.. ఈ లీగ్‌లో అత్యధిక సార్లు సున్నాకి అవుటైన మూడో బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో 2008 నుంచి 2024 వరకు 257 మ్యాచ్‌ల్లో 252 ఇన్నింగ్స్‌ల్లో 17 సార్లు ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరుకున్నాడు.

2. దినేష్ కార్తీక్- 18 డక్ ఔట్స్..

టీమ్ ఇండియా మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ దినేష్ కార్తీక్ ఐపీఎల్ తొలి సీజన్ నుంచే ఆడుతున్నాడు. గత సంవత్సరం %ఖూా% ముగిసిన తర్వాత అతను ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. ఈ మెగా టీ20 లీగ్‌లో దినేష్ కార్తీక్ కొన్ని అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడగలిగాడు. అయితే, అతను అత్యధిక సార్లు ఔట్ అయిన జాబితాలో కూడా ఉన్నాడు. ఐపీఎల్‌లో 257 మ్యాచ్‌లు ఆడిన కార్తీక్ 234 ఇన్నింగ్స్‌ల్లో 18 సార్లు ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు. 1. గ్లెన్ మాక్స్‌వెల్- 18 డక్ ఔట్స్..

ఆస్ట్రేలియా ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకరైన గ్లెన్ మాక్స్‌వెల్ అంతర్జాతీయ క్రికెట్‌లో భారీ స్థాయిని కలిగి ఉన్నాడు. ఐపీఎల్‌లో కూడా ఈ బ్యాట్స్‌మెన్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. గ్లెన్ మాక్స్‌వెల్ 2012 నుంచి %ఖూా%లో ఆడుతున్నాడు. అతని పేరు మీద అత్యంత ఇబ్బందికరమైన రికార్డులలో ఒకటి కలిగి ఉన్నాడు. ఈ లీగ్‌లో ఇప్పటివరకు 134 మ్యాచ్‌లు ఆడిన మ్యాక్స్‌వెల్ 129 ఇన్నింగ్స్‌లలో 18 సార్లు డకౌట్ అయ్యాడు. అతను ఈ జాబితాలో ముందంజలో ఉన్నాడు.






# చలికాలంలో గుండె ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి..?



చలికాలంలో ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం వల్ల గుండె సంబంధిత సమస్యలు పెరుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ రిపోర్ట్ ప్రకారం.. వీటిలో ప్రధానంగా హార్ట్ ఎటాక్ కేసులు అధికంగా నమోదవుతున్నాయట. చలికాలంలో శరీరం శీతల ఉష్ణోగ్రతలకు అలవాటు పడే ప్రక్రియలో, రక్తనాళాలు కుదించుకోవడం ప్రారంభిస్తాయి. ఈ పరిస్థితి రక్త సరఫరాను అడ్డుకుని హార్ట్ బ్లాకేజీకి దారి తీస్తుంది.హార్ట్ బ్లాకేజీ సంకేతాలు

హార్ట్ బ్లాకేజీ ముందే గుర్తించడానికి కొన్ని లక్షణాలు సహాయపడతాయి. ఛాతీ నొప్పి, ఛాతీపై ఒత్తిడి అనుభవించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వీటితో పాటు తేలికపాటి వ్యాయామం చేసినా శరీరం అలసిపోవడం, తలనొప్పి, మైకం వంటి సమస్యలు కూడా గమనించాల్సి ఉంటుంది.

ప్రాథమిక జాగ్రత్తలుహార్ట్ బ్లాకేజీని నివారించడానికి జీవన విధానంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. రెగ్యులర్‌గా వ్యాయామం చేయడం, పొగత్రాగడం, మద్యం తాగడం వంటి అలవాట్లకు దూరంగా ఉండడం ముఖ్యం. పౌష్టిక ఆహారం తీసుకోవడం, రోజువారీ జీవన విధానంలో ఆరోగ్యకరమైన అలవాట్లను కలపడం ద్వారా రిస్క్ తగ్గించవచ్చు.వైద్య సహాయం అవసరం

హార్ట్ బ్లాకేజీ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం. ఛాతీ నొప్పి సాధారణంగా గ్యాస్ సమస్య అని అనుకోకూడదు. నిర్లక్ష్యం చేస్తే హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఎలాంటి అనుమానాలు ఉన్నా వెంటనే పరీక్షలు చేయించుకోవాలి.

ఊపిరి సమస్యలు

నడక లేదా చిన్న పనులు చేసినప్పుడు ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది కలిగితే అది కూడా హార్ట్ బ్లాకేజీకి సంకేతమై ఉంటుంది. శరీరంలోని అలసటను తగ్గించడానికి సరైన జీవన విధానం అనుసరించడం చాలా అవసరం.

చలికాలంలో ప్రత్యేక జాగ్రత్తలు చలికాలంలో హార్ట్ బ్లాకేజీ నివారణ కోసం వేడి దుస్తులు ధరించడం, హైడ్రేటెడ్‌గా ఉండటం, మానసిక ఒత్తిడిని తగ్గించడం వంటి చర్యలు తీసుకోవాలి. వారంలో కనీసం ఐదు రోజులు వ్యాయామం చేయడం ద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. క్రమం తప్పకుండా హార్ట్ చెకప్ చేయించుకుంటే ఆరోగ్యపరమైన సమస్యలను ముందుగానే నివారించవచ్చు.

# యాక్టివా 2025 వెర్షన్ రిలీజ్..

హోండా మోటార్‌సైకిల్ %ఆ% స్కూటర్ ఇండియా ఇటీవల యాక్టివా స్కూటర్ తాజా వెర్షన్‌లతో తన లైనప్‌ను అప్‌డేట్ చేస్తున్నట్లు ప్రకటించింది. జపనీస్ తయారీదారు ఉబెర్ పాపులర్ యాక్టివాకు సంబంధించిన 2025 వెర్షన్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. రూ. 80,950 (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో విక్రయించే ఈ స్కూటర్ ఎస్టీడీ, డీఎల్ఎక్స్, హెచ్-స్మార్ట్ అనే మూడు వేరియంట్‌లలో అందుబాటులో ఉంటుంది. డిజైన్ పరంగా 2025 హోండా యాక్టివాలో పెద్దగా మార్పులు లేనట్లుగానే ఉంటుంది. 2025 వెర్షన్ యాక్టివా ఆరు పెయింట్ స్కీమ్ ఎంపికలతో వస్తుంది. ఈ జాబితాలో పెర్ల్ సైరన్ బ్లూ, పెర్ల్ ప్రెషియస్ వైట్, పెర్ల్ ఇగ్నియస్ బ్లాక్, డీసెంట్ బ్లూ మెటాలిక్, మ్యాట్ యాక్సిస్ గ్రే, రెబెల్ రెడ్ మెటాలిక్ రంగుల్లో కొనుగోలు అందుబాటులో ఉంటుంది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..